# సింగిల్ పేజీ కథలు

## కృతఘ్నత

**రూం** తాళం తీసి లోప కి అడుగుపెట్టిన రవికి పోస్టుమేన్ తలుపు సందులోం పడేసిన శుభలేఖ కనిపించింది. అది వినయ్ నుంచి చ్చింది. దానిలో ఉన్న లెటరు విప్పి చదవటం మొదల పెట్టాడు.

'డియర్ రవి,

ఎలా ఉన్నావు? చాలా రోజు ంది కదూ మనం కలుసుకుని. ఈమధ్య మనమధ్య ఉత్తరాలు కూడా అంతంత మాత్రంగా సాగుతున్నాయి. నాకు పెళ్ళి సెటిల య్యింది. అమ్మాయి పేరు ప్రజ్ఞ. ఊరు హైదరాబాదే. వాళ్ళ నాన్న పెద్ద బిజినెస్ మాగ్నెట్. ఇక్కడికి వచ్చేముందు ఫోన్ చె య్. స్టేషనుకి కారు పంపుతాను. వచ్చా తీరిగ్గా మాట్లాడుకుందాం. ఉంటాను.

నీ

వినయ్'

వినయ్‌కి అంత మంచి సం ంధమా! రవిలో అసూయ రగిలింది. ఒక పెద్ద బిజినెస్ మాగ్నెట్‌కి అల్లుడు కాబో న్నాడన్న విషయాన్ని జీర్ణించుకో లేకపో న్నాడు. అతని మనసు మనసులో లేదు.


అసలు వినయ్‌ది తమలా మధ్యతరగతి కుటుంబం. వాడు తను నాలుగో క్లాసు నుంచే ఫ్రెండ్సు. తనంత చురుగ్గా, తెలివి తేటలతో వాడుండేవాడు కాదు. పరీక్షల్లో ఎంత కష్టపడి చదివినప్ప టికీ అత్తెసరు మార్కులతో పాసయ్యేవా . తనకు మాత్రం ఎప్పుడూ ఫస్టుమార్కే. ఇంటరు దాకా ఇద్దరూ అలాగే కలిసి చ వారు. డిగ్రీలు మాత్రం వేర్వేరు ఊర్లల్లో చదవా వచ్చింది. ఆ తర్వాత ఉద్యోగం వేటలో పడ్డారు. ఎవరి ప్రయత్నం ఎక్కడి దాకా వచ్చిందో తరచు ఉత్తరాలు రాస కుని తెలుసుకునేవారు. క్రమంగా అవీ తగ్గిపోయాయి. త ను మాత్రం ఇంకా చిరుద్యోగిగా ఉండి ఆర్థికంగా అనేక కష్టాలు పడుతున్నాడు. వాడు మాత్రం ఒక గొప్పింటి అల్లుడు కాబోతున్నాడు. ముందు మావగారి కంపెనీ మేనేజరౌతాడు. ఆ తర్వాత ఆయన బిజినెస్‌లన్నింటి కి వారసుడౌతాడు.

వాడికి అంత అదృష్టం పట్ట మా? చిన్నప్పటినుంచీ అన్నిట్లో తనకన్నా తక్కువగా ఉ వాడే ఈ పెళ్ళి ద్వారా ఇప్పుడు కార్లల్లో తిరిగే స్థాయికి చేరతాడా? వీల్లేదు. ఈ పెళ్ళి ఎలాగైనా ఆపాలి. వాడికంత యోగం పడుతుంటే చూస్తూ ఎలా ఊరుకోగలడు?

కుతకుతలాడే మనసుతో చురుగ్గా ఆలోచిస్తూ గదిలో అటూ ఇటూ పచార్లు మొదలుపెట్టాడు. కాసేపటికి తళుక్కుమని ఒక ఆలోచన వచ్చింది. శుభలేఖ తీసుకుని తేదీ చూసాడు. అప్పటికి సరిగ్గా పది రోజులుంది పెళ్ళికి. అందులో వధూవరుల ఫొటోలు కనిపించాయి. వెంటనే ప్లాను అతని బుర్రలో రూపుదిద్దుకుంది.

'వినయ్‌గారికి,

నమస్కారం. నేనెవరో మీకు తెలియకపోయినా మీ శ్రేయోభిలాషిగా మీకు కొన్ని నిజాలు చెప్పక తప్పదు.



ఇటీవల మీకు వివాహం నిశ్చయమైంది కదూ! కాబోయే పెళ్ళికూతురు ఎలాంటిదో మీకు తెలీదు. ఆమెకు ఒక వ్యక్తితో గాఢమైన సంబంధం ఉంది. మీకు ఈ సంగతి తెలియక ఈ పెళ్ళి నిశ్చయించుకున్నారు. ఈ విషయంలో ఏమాత్రం తొందరపడి నిర్ణయాలు తీసుకున్నా జీవితాంతం విచారించాల్సి ఉంటుంది. మీరింకా అదృష్టవంతులు కాబట్టి పెళ్ళికి ముందే ఆ అమ్మాయి ఎలాంటిదో తెలుసుకునే అవకాశం నా ద్వారా కలిగింది. ఇప్పటికైనా కళ్ళు తెరవండి. ఈ సంబంధం మానుకోండి. మంచి సంప్రదాయం. పరువు మర్యాదలు గల చక్కని సంబంధం మరొకట్ని దొరక్కపోదు.

ఎటువంటి ఆధారమూ **లేకుండా** నేను ఆ పిల్లమీద అభాండాలు వెయ్యటంలేదు. పోయిన నెల జనవరి **23వ** తారీకు ఆదివారం సాయంత్రం ఇందిరా పార్కులో, ఆ అమ్మాయి ఎవరో వ్యక్తి ఒళ్ళో తలపెట్టి పడుకుని కబుర్లు చెబుతుండగా నేను కళ్ళారా చూసాను. మరోసారి వారిద్దరినీ సినిమా హాలులో చూసాను. అలాంటి పిల్లని మీ భార్యగా ఎలా రానిస్తారు? అనవసరంగా కుదిరిన పెళ్ళి చెడగొట్టే వాడిని కాదు. కానీ ఒక అమాయకుడి నిండు జీవితం ఈ పెళ్ళి కారణంగా నాశనమైపోవటం భరించలేక మీ పైనగల అభిమానంతో ఇదంతా చెప్తున్నాను. ఆపైన మీ ఇష్టం.

ఇట్లు

మీ

శ్రేయోభిలాషి'

ఉత్తరం చదివి ఉలిక్కిపడ్డాడు వినయ్. మెదడంతా మొద్దుబారింది. దానిమీద ఉన్న పోస్ట్ ముద్ర చూసి అది హైదరాబాదు నుంచే పోస్టు చెయ్యబడిందని గ్రహించాడు. ఎవరో తన హ్యాండు రైటింగు తెలియకుండా తెలుగులో టైపు చేసి పంపారు. ఎవరీ శ్రేయోభిలాషి? ప్రజ్ఞ గురించి అన్నేసి నిందలేయటానికి ఎంత ధైర్యం?

ఒక నిముషంపాటు ఆకాశరామన్న రాసిన ఆ జనవరి ఇరవై మూడు అన్న తేదీ కేసి సాలోచనగా చూసాడు.

* * *

సూట్‌కేసుతో రైలు దిగిన ఫ్రెండుకి ఎదురెళ్ళి గాఢంగా కౌగలించుకున్నాడు వినయ్. అతని చేతిలోంచి సూట్‌కేసు తీసుకుని కారువైపు అడుగులేసాడు.

రవి మనసు తికమకగా ఉంది. హైదరాబాదులో ఉన్న తన బంధువులకి టైపు చేసి సీలు చేసిన ఉత్తరం పంపి వారిని అక్కడే పోస్టు చెయ్యమన్నాడే. అసలు వాళ్ళు దాన్ని పోస్టు చేసారో లేదో? చేసినా వినయ్‌కి ఆ ఉత్తరం చేరలేదా! రకరకాల ఆలోచనలు మనసులో సుళ్ళు తిరుగుతుండగా ఉత్సాహంగా వినయ్ చెప్పే మాటలని అన్యమనస్కంగానే వింటున్నాడు.

కారు మ్యారేజి హాలు చేరింది. విద్యుద్దీపాల కాంతిలో మెరిసిపోతున్న ఇంద్రభవనం లాంటి హాల్లోకి ప్రవేశించారిద్దరూ.

అక్కడి వైభవం చూసిన కొద్దీ రవిలో ఇంకా అసూయ అధికమైంది.

'బహుశా పెళ్ళికూతురికి కన్నో, కాలో వంకరై ఉంటుంది. లేకపోతే ఏరి కోరి వీడిని అల్లుడిగా చేసుకునే ఖర్మేంటి?' అక్కసుగా అనుకున్నాడు.

అర్ధరాత్రి ముహూర్తం కా౦ ంతే ఆ సాయంత్రమే కాబోయే జంటకి రిసెప్షన్ ఏర్పా ు చేయబడింది.

పెళ్ళికూతురు ఎంత అ కారో, ఏ అవలక్షణాలు ఉన్నాయో అని ఊహిస్తున్న ర ి స్టేజిపైన ప్రజ్ఞని చూసి అవాక్కయ్యాడు.

చక్కని చుక్క, అందాల ఒ ణి. పెళ్ళికూతురి మేక ప్‌లో రంగురంగుల విద్యుద్దీ ాల కాంతిలో దేవలోక కన్యని తలదన్నేటంతటి సౌంద ్యంతో మెరిసిపోతోంది.

ఇంతకీ తను పంపిన ఆ శరామన్న ఉత్తరం ఏమై వట్టు? వీడికింత అదృష్టజాత ు ఉంటే ఎన్ని అవాంత రాలు సృష్టించినా ఫలితమేమ ంది? తను చెయ్యగలిగి వంతా చేసాడు. ఇక చేసేదే ుంది? రాత్రి తెల్లవార్లూ మేలుకుండి వాళ్ళ పెళ్ళి చూ ం తప్ప! బాధగా నిట్టూ ర్చాడు.

రిసెప్షన్ తంతు ముగిసా బట్టలు మార్చుకోటానికి గదిలోకి వెళ్ళబోతున్న వినయ్ తోపాటు తనూ లోపలికె ళ్ళాడు రవి. కాసేపు అతనితో ఏకాంతంగా మాట్లాడుదా మని.

"ఇంత నడన్‌గా ఎలా కుదిరిందిరా పెళ్ళి? రియల్లీ యు ఆర్ లక్కీ ఫెలో! నిన్ను చూస్తుంటే ఎంత ఆనం దంగా ఉందో" లేని సంతోషాన్ని బలవంతంగా తెచ్చు కుని అన్నాడు రవి.

"నిజమేరా! మా ప్రేమ విషయం అప్పుడే పెద్దలెవ్వ రికీ చెప్పొద్దనుకున్నాం. కానీ ప్రజ్ఞా వాళ్ళ బామ్మకి సీరియ స్‌గా ఉండి మనవరాలి పెళ్ళి చూడాలని పట్టుబట్ట డంతో ఆమెకి పెళ్ళి ప్రయత్నాలు చేస్తుంటే మా ప్రేమ సంగతి బైట పెట్టక తప్పలేదు. మొదట మొండికేసినా తర్వాత పెద్దలే దిగివచ్చారు. పెళ్ళి పనులు కూడా హడా వుడిగా ముగించాల్సి వచ్చింది. ఆ! అన్నట్టు చెప్పడం మర్చిపోయాను. పెళ్ళికి ముందు ఒక ఆకాశ రామన్న ఉత్తరం వచ్చింది చూడు" అంటూ ఒక కాగితం చేతిలో పెట్టాడు.

రవి గుండె ఆగినంత పనయ్యింది. వణుకుతున్న చేతుల్లో కాగితం మడత విప్పాడు. అది తను పంపినదే.

"ప్రజ్ఞ అంటే గిట్టని వాళ్ళ బంధువులెవరో చేసుంటా రని. వాళ్ళకి బహుశా మాది ప్రేమ వివాహమని తెలి యదు కాబోలు. ప్రజ్ఞ ఎవరితోనో సన్నిహితంగా ఉండగా చూసామని వాళ్ళు చెప్పిన ఆ తేదీ యాదృచ్ఛికంగా అది ఆమె పుట్టిన రోజే. ఆరోజు మేమిద్దరం ఆ సమయంలో ఇందిరాపార్కులో ఉన్న మాట నిజమే. ఇది నిజంగా మమ్మల్ని ఆరోజు చూసి రాసారో లేక ఈ పెళ్ళి చెడగొట్టా లని ఏదో ఒకటిగా ఆ తేదీ వేసారో తెలీదు. ఏదేమైనా ఆ ఆకాశరామన్న కనక ఎదురుపడితే ఈడ్చి పళ్ళు రాలగొ ట్టాలనుంది పెళ్ళి ఆపటానికి ఇలాంటి వెధవ పని చేసి నందుకు. పోనీలే ఆ గొడవ. నీ సంగతి చెప్పు. ఇంకా ఎంతకాలం చిరుద్యోగిగా బాధలు పడతావు? మా మామగారి కంపెనీలో నీకు ఏదైనా మంచి ఉద్యోగం ఇప్పిస్తాను. సరేనా?"

ఇంకా ఏదేదో అంటున్న వినయ్ మాటలేవీ రవి చెవికి సోకటం లేదు. షాక్ తిన్న అతని మనసులో కృత జ్ఞత నిండి అది కన్నీటి రూపంలో ప్రతిఫలించటానికి కొంత సమయం పట్టింది.

**-వి.ఎల్.వి.భారతి (హైదరాబాద్)**

# మార్పు

పాండురంగారావుగారు మా అపార్ట్‌మెంట్‌లోకి వచ్చేదాకా హైదరాబాదులోని కొన్ని వేల అపార్ట్‌మెంట్ లలో మాదీ ఒకటిగా ఉండేది. కానీ ఆ తర్వాతే మా అందరి ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది.

పాండురంగారావుగారు సెకండ్ ఫ్లోర్ లోకి కొత్తగా దిగారు. ఆ మరుసటిరోజు మా అపార్ట్‌మెంట్‌లోని ఇరవై కుటుంబాల వాళ్ళనీ డాబామీద సమావేశపరిచి తన ఫామిలీని పరిచయం చేసి ఇకనుండి మేమూ మీలో ఒకళ్ళం. మీకు ఎప్పుడు ఏ అవసరమొ చ్చినా, ఏ సమయంలోనైనా మా ఇంటి తలుపు తట్టడానికి సంకోచించకండి. ఒక ప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో అందరూ కలిసిమెలిసి ఉండేవాళ్ళు. కష్టమొచ్చినా సుఖమొచ్చినా ఒకరికొకరు తోడుండే వాళ్ళు. తర్వాతర్వాత కాలం మారింది. పిల్లలు ఉద్యోగాల కోసం రెక్కలొచ్చిన పక్షుల్లా తలో దిక్కుకి వలసపోతున్నారు. భార్యాభర్తలిద్దరూ పనిచేస్తే తప్ప జరుగు బాటు కాని కాలం. క్షణం తీరికలేని జీవన విధానం. ఏ ఇంట్లో ఏ చిన్న కష్టమొచ్చినా పరామర్శించే దిక్కుండదు. ఎన్నాళ్ళు ఇలా మన చుట్టూ మనం గిరిగీసుకుని బతుకుదాం. ఇలా ఉండి మాత్రం ఏం సాధిస్తాం? అందుకే కులాలు, మతాలు, భాషలు, భావాలు వేరైనా ఈ అపార్ట్‌మెంట్ లోని మనమందరం సహజీవనం చేద్దాం. ఐకమత్యంగా ఒకరి కష్టసుఖాల్లో మరొకరు భాగం పంచుకుందాం!" అన్నారు. బదులుగా మేమంతా చప్పట్లు కొట్టాం.

"ఆహా మాటల్లో చాలా ఈజీ. చేతల్లోకి వచ్చేసరికి చప్పబడిపోతుంది" అనుకుంటూ ఇంటికి బయల్దే రాము. కానీ నా ఆలోచన తప్పని త్వరలోనే తెలిసొచ్చింది. మా బాబు సైకిలు నేర్చుకుంటూ క్రిందపడి కాళ్ళు విర



గొట్టుకుంటే, హాస్పిటల్లో ఉన్నంతకాలం పాండురంగారా వుగారు మాతో ఉన్నారు. వాళ్ళావిడ వంట చేసి పట్టుకొ చ్చేది. వాళ్ళిద్దరినీ చూస్తేమా అమ్మానాన్నలు గుర్తొచ్చే వారు. అపార్ట్‌మెంట్‌లోని మిగతావాళ్ళు కూడా రోజూ రావడం, మాకు ధైర్యం చెప్పడం..తోచిన సహాయం చేయటం చూస్తుంటే అందరిలో పాండురంగారావు గారు ఎంతమార్పు తీసుకొచ్చారో అర్థమయింది. ఒక ప్పుడు మా బాబుకి తీవ్రమైన జ్వరమొస్తే హాస్పిటల్లో అడ్మిట్ అయితే నేనూ మా ఆవిడా రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం. సహాయం చేసే వాళ్ళు లేక అల్లాడిపోయాం. బాబుని డిస్చార్జ్ చేసి ఇంటికి తీసుకొచ్చాక తలుపు తీసి వున్న ఇళ్లని చూసేసరికి కడుపుమండి పోయింది. కనీసం పలకరించడానికి రాని వాళ్ళ కుసంస్కారానికి మనసు కుతకుతలా డిపోయింది. కానీ అంతలోనే మామూల యిపోయాం. ఎందుకంటే నిన్నటి దాకా మేమూ అంతేగా.

ఈసారి బాబుని డిస్చార్జ్ చేశాక అపార్ట్ మెంట్‌కి తీసుకొచ్చేసరికి అందరూ పెద్ద పార్టీ అరేంజ్ చేశారు. వాళ్ళ ఆప్యాయతకి, అభిమానానికి ఆనంద బాష్పాలతో నా కళ్ళు మసకబారాయి. మా ఒక్కరికే కాదు అపార్ట్‌మెంట్‌లోని అందరికీ పాండురంగా రావుగారు ఆత్మబంధువైపోయారు. మని షికీ మనిషికీ మధ్య వున్న తెరలు తొలగిం చారు.

ఎవరికన్నా రక్తం అవసరమయితే బ్లడ్ బ్యాంక్‌కి కాకుండా మా అపార్ట్‌మెంట్‌కే ఫోన్ చేస్తారు. మా అపార్ట్‌మెంట్‌లో అనాథ పిల్లలు ఉండరు. ముసలివాళ్ళు నిరాదరణకి గురికారు. ఇప్పుడు మా అపార్ట్‌మెంట్‌లోని ప్రతి ఇంట్లో పాండురం గారావుగారు కనిపిస్తారు. మీలో కూడా.

**-ప్రతాప వెంకట సుబ్బారాయుడు (సికింద్రాబాద్)**